


భువనగిరి రోడ్ షోలో పాల్గొన్న మంత్రి కేటీఆర్ అభిమాన సంఘం నాయకులు, ప్రజలు

# గ్యారెంటీ లేని కాంగ్రెస్ హామీలు

- మోసపోతే గోసపడుతాం
- ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- భువనగిరి రోడ్ షోలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, నవంబర్ 28 : కాంగ్రెసోళ్లు గ్యారంటి లేని హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని, మోసాపోయారో గోస పడుతారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్ఆర్ఐ కేటీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు కొలను ప్రవీణ్ రెడ్డి, భువనగిరి న్యాయవాదుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కాంక్షిస్తూ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోలు ఎమ్మెల్యే పైళ్ల మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని చూసి ఇతర దేశాల్లో ఉండే తెలంగాణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత సబ్బండ వర్గాల గోస తీరిందన్నారు. సీఎం కేసీఆర్ చేసిన పనులు చిరస్థాయిగా నిలిపోతాయని తెలిపారు. ఇక్కడ జరిగిన పనులు డల్లాస్‌కు సరితూగినట్లుగా ఉన్నాయని కేటీఆర్ అభిమాన సంఘం ఎన్ఆర్ఐ అధ్యక్షుడు ప్రవీన్‌రెడ్డి అన్నారు. తమ పూర్తి మద్దతు పైళ్ల శేఖర్‌రెడ్డికే ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనపూరి కవిత, పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, సోమ రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు దిడ్డికాడి భగత్, జిట్ట వేణుగోపాల్‌రెడ్డి, కోళ్ల భవానిగంగాధర్, నాయకులు కుతడి సురేశ్, వల్లపు విజయ్, పెంట నితీశ్, ఎలిమినేటి మహేందర్‌రెడ్డి, గోర్ల అఖిల్, గోర్ల నాని, నాయకులు పాల్గొన్నారు.



భువనగిరి రోడ్ షోలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

## పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- భూదాన్‌పోచంపల్లి రోడ్ షోలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 28 : సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వం ధ్యేయమని, పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లిలో రోడ్ షో నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులందరికీ దళిత బంధు పథకం వర్తింపజేస్తానని, నేతన్నలను ఆదుకున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అంటేనే గోస అని, బీఆర్ఎస్ అంటే భరోసా అని తెలిపారు. కాంగ్రెస్ వస్తే రైతు రాజ్యం పోయి రాబందుల రాజ్యం వస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజల్ని మభ్య పెట్టేందుకు ప్రయత్నాస్తుందని, ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమెల్యే పైళ్ల సతీమణి వనితారెడ్డి, కుమార్తె మన్వితారెడ్డి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, పట్టణ ఇన్‌చార్జి తడక రమేశ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవీశ్రీశైలంగౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, కర్నాటి రవీందర్, గుండు మధు, కుడికల అఖిలాబలరాం, దేవరాయకుమార్, కొంగరి కృష్ణ, దారెడ్డి మంజులావేణుగోపాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నస్రత్ సుల్తానా, జల్ది నరసింహ, అజ్జు, లావణ్యశ్రీనివాస్, చంద్రం, మహేశ్, మహిపాల్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో రోడ్ షోలో డ్యాన్స్ చేస్తున్న ప్రజలు




భువనగిరి రోడ్ షోలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న యువత



భూదాన్‌పోచంపల్లిలో రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి, చిత్రంలో కుమార్తె మన్వితారెడ్డి, ప్రజాప్రతినిధులు

## నీరాజనం

భూదాన్ పోచంపల్లిలో నిర్వహించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రోడ్ షోలో అడుగడుగున జన నిరాజనం నెలకొంది. మహిళలు మంగళ హారతులతో ఆయనకు స్వాగతం పలికారు. అభిమానులు భారీ గజమాలతో సత్కరించారు. కిలోమీటర్ల కొద్ది భారీగా ర్యాలీ నిర్వహించారు. ఆట పాటలతో కార్యకర్తలు డాన్సలు చేశారు. బీఆర్ఎస్‌లో కొత్త జోష్ నెలకొంది. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రతిపక్షాలపై మండిపడినప్పుడు ఈలలు, కేరింతలతో యువత రెచ్చిపోయారు.